# ప్రేమించకు

ప్రొద్దున్న ఆరున్నరకు లేచి, స్నానాదులు ముగించుకుని, ఆదరా బాదరగా ఆఫీసుకు వెళ్ళేసరికే అయిదో పదో నిమిషాలు ఆలస్యమవుతున్నప్పుడు, వార్తాపత్రిక ఈ చివర నుండి ఆ చివరదాకా చదివేందుకు తీరికెక్కడుంది? అందుకే సాయంత్రం ఇంటికి తిరిగి రాగానే, బట్టలు మార్చుకుని కుంటి స్టూలుమీద విశ్రాంతిగా కాళ్లు చాపుకుని తేలిగ్గా పేపరు చదవటం అలవర్చుకున్నాను. ఆఫీసులో సహాధ్యాయులు ఆనాటి పత్రికలో 'అదుంది, ఇదుంది" అని వాదించుచున్నా నేను మాత్రం వినివిననట్లు వూరుకుంటాను. పక్కనున్న పాతకుర్చీమీది కాఫీ "చల్లారదులే" అని అభయమిచ్చింది. మొదటి రెండు పేజీలు ముగించి మూడో పేజీలోకి వెళ్ళేసరికి కాఫీగ్లాసుకూడా ఖాళీఅయింది.

"పారూ! పారూ!...ఇది విన్నావూ?" అని అరిచాను.

"చెప్పండి ఇక్కణ్ణుంచే వింటాను. వంటపని వదలి రాలేను. అప్పుడే ఏడు కావస్తూంది." అని వంటిట్లోంచి జవాబు వచ్చింది.

"కాలేజీలో చదువుతున్న లక్ష్మి అనే అమ్మాయి వాసుదేవరావు అనే అబ్బాయితో వెళ్ళిపోయింది. పారిపోయి ఇద్దరూ ఏడుకొండల గుడి సాన్నిధ్యంలో వివాహం చేసుకున్నారట. ఆ అమ్మాయి తలిదండ్రులింకా "షాకు నుండి తేరుకోలేదు.


ఏమనుకుందో ఏమో, పార్వతి గబగబా వచ్చి నాముందు నిలిచింది.

"ఔరా!...రోజులు పూర్తిగా మారిపోయాయి చదువులకని, స్కూలుకు, కాలేజీకి పంపితే, ఈ అమ్మాయిలు ఎంతటి ఘాతకాని కొడిగడుతున్నారు? మనమే ఇలా బాధపడుతుంటే ఆ పిల్లను కన్న తలిదండ్రుల మాటేమిటి? ... పాపం? ... ఇంతకూ ఆ కుర్రాడు ఏ కులస్తుడో .. డబ్బూ దస్కం ఉందో లేదో...ప్చ్!" అని వాపోయింది పార్వతి.

"నువు సానుభూతి చూపింది చాలు ... ఈ కాలంలో ఎవరికివారే తమతమ భార్యల్ని భర్తల్ని ఎన్నుకుని పెద్దల ప్రమేయం లేకుండా పెళ్ళిళ్లు చేసేసుకుంటున్నారు...అందులో తప్పేమీలేదు. ఎటొచ్చీ అమ్మాయిలు తాత్కాలిక ఉద్రేకానికి లోనై ఎందుకూ కొరగాని మొగుణ్ణి మాత్రం తెచ్చుకోకూడదు." అని మళ్ళీ పేపరు చదవసాగాను.

రెండు నిమిషాలు పోయాక్కాని పార్వతి అక్కడే నిలబడ్డుందన్న నిజం నాకు తెలియలేదు. "పారూ! ఏమైంది నీకు" అని కంగారుపడ్డాను.

"మరేంలేదు ... మన రాధ గురించే ఆలోచిస్తున్నాను ... అది ఈ మధ్య కాలేజీనుండి రోజూ ఆలస్యంగా తిరిగి వస్తోంది. ఒక్కొక్కప్పుడు ఎనిమిదికూడా అవుతోంది ... నాకు భయంగావుంది... వంటింట్లో కూరమాడుతున్న వాసనవస్తే పార్వతి లోపలకు వెళ్ళి నిమిషం పోయాక తిరిగివచ్చింది.



ఆర్.యం. చిదంబరం

"రాధమీద నాకెలాంటి అనుమానమూ లేదు, ...తెలివైంది. లోకంపోకడ బాగా అవగాహన చేసుకున్న పిల్ల. నువ్వనవసరంగా ఆందోళన పడుతున్నావు. ఆలస్యంగా వచ్చేందుకేదైనా కారణం వుండివుంటుంది. ఎప్పుడైనా అడిగి చూశావా?...

"రెండు మూడుసార్లు అడిగి చూశాను...ఒకసారి స్పెషల్‌క్లాసంది, మరోసారి ఏదో నాటకమట అలా ఏవో కారణాలు చెప్పింది. నా మనసుకివ్వేవీ కుంటి సాకులనిపిస్తున్నాయి. అయిదు గంటలకు కాలేజీ విడిచిపెట్టాక తిన్నగా ఇంటికిరాక, ఎనిమిదిదాకా ఏం చేస్తున్నట్టు?...

నేను జవాబు చెప్పకుండా మౌనంగా వుండిపోయాను.

గడియారం ఏడుకొట్టింది.

ఇంకా రాధ తిరిగి రాలేదు.

"మీ రిలా మట్టిబొమ్మలా కూర్చుంటే లాభం లేదు...నీరుపోయాక ఆనకట్ట కట్టి ఏం లాభం? ...కొంచెం మందలించండి ... అస్తమానం నేనే అడిగితే ఏమైనా అనుకుంటుంది. అసలే సున్నితమైన మనసు దానిది ఇట్టే కళ్ళెర్రబడతాయి."

పార్వతి వంటింట్లోకి వెళ్ళిపోయింది.

నేను ఆలోచనలో పడ్డాను.

నాకు రాధ ఒక్కగా నొక్క చెల్లెలు. నాకంటె

పదేళ్ళ చిన్న. ఇంత దీర్ఘకాలం తరువాత పుట్టడం వలన ఇంట్లో అందరికీ రాధంటే ఎంతో ముద్దు. వల్లమాలిన గారాబం. ఎంత అల్లరిచేసినా ఎవరూ పల్లెత్తు మాట అనేవారుకాదు... నాకు బాగా జ్ఞాపకముంది. ఒకసారి పది రూపాయల నోటు మండుతున్న పొయ్యిలో విసిరేసి అది బూడిదవటం చూసి ఎగిరి గంతులేసిన రాధను చూచి నాన్న నవ్వుకున్నారేకాని మాట వరసక్కూడా మందలించలేదు.

"అల్లరిపిల్ల ... తప్పుకదూ" అంది అమ్మ అంతే.

ఆమెను పెద్ద జమీందారుకిచ్చి పెళ్ళిచేయాలని నాన్న. ఐ.సి.యస్. అబ్బాయికి యిచ్చి పెట్టాలని అమ్మ గాలిమేడలు కడుతూ వుండేవారు. అందుక్కావలసిన ఆర్థిక స్తోమత తమకులేదని తెలిసినా, అలా వూహించటంలోనైనా తృప్తిపడేవారు.



రాధకు పదేళ్ళు నిండేవరకి ఎలాగో తల్లి క్రిందుల తపస్సుచేసి మెట్రిక్ పాసయ్యాను. ఓ కంపెనీలో టైపిస్టుగా చేరాను ...నా దురదృష్టం. ఈ నాటివరకూ అలాగే ఎదుగు బొదుగూ లేకుండా వున్నాను. ఒకచోట. ఒక దృక్పథంలో స్థిరపడ్డాక మనిషికి మార్పంటే భయం. అందుకే మరో ఉద్యోగం కోసం ప్రయత్నించకుండా అలాగే రోజులు దొర్లించాను. టైపిస్టు జీవితంలో వుండే లయల సంగతి చూచాయగానైనా ఆనాడు తెలిసివుంటే ఏదైనా వ్యాపారమైనా చేసుకునే వాణ్ణి.

రాధకు పదేళ్ళు నిండగానే, నాన్న, అమ్మ ఒకరి తరువాత మరొకరు పరలోకం చేరుకున్నారు. చెల్లెల్ని పెంచి పెద్దచేసే బాధ్యత నా నెత్తిన పడింది.

సవాల్ని చిరునవ్వుతో స్వీకరించాను.

మరో మూడేళ్ల తరువాత పార్వతి నా జీవితంలో ప్రవేశించింది. ఈ మూడేళ్ళూ వంటపని అదీ రాధా నేను చేసుకున్నాం. మా యిద్దరి మధ్య ఓ విధమైన పవిత్రానుబంధం ఒకరి కోసం మరొకరు త్యాగం చేయాలన్న వుత్సుకత ఈ మూడేళ్ళలోనే అంకురించి ఉండాలి. ఆ తరువాత రాధను పార్వతికి వప్పగించాను. ఆమెకూడా ఆదరంతో నాకనుగుణంగా నడచుకుంది.

రాధ మెట్రిక్ ప్యాసవగానే ఇక ముందు ఏం చేయటమన్న సమస్య ఎదురైంది.

"ఆడపిల్ల చదువుకుని ఏంచేస్తుంది కనుక? మనకున్నంతలో మంచి సంబంధం చూసి ఆ మూడుముళ్లూ వేయించేద్దాం. చక్కగా కాపరం చేస్తూ సుఖంగా వుంటుంది" అని అందరు ఆడవాళ్ళకు మల్లే పార్వతి సలహా యిచ్చింది.

ఏ కోణంలోంచి చూసినా అదే సమంజసంగా కనిపించింది.

అదీగాక, రాధను ఓ పోస్ట్ గ్రాడ్యుయేట్ చేసినా అదనంగా ఒరిగేదేమీ లేదు. అంతకంటె ఎక్కువగా చదువుకున్న ఓ యువకుడి కోసం తిండీ తిప్పలు లేకుండా తిరగాలి...కొండెత్తున కట్నంకూడా గుమ్మరించాలి. అందచందాలు చదువు వగైరాలు చూసి తమంతట తాముగా ముందుకు వచ్చి వరించే యువకులున్న మాట నిజమేకాని అరుదుగా ఉండేదానికోసం అర్రులు చాచి ఆశించేకంటే సామాన్య మానవుడిలా సహజంగా ఆలోచించటం మంచిది. పార్వతి చెప్పింది నూటికి నూరు పాళ్ళు నిజమనిపించింది.

కాని...

తనకు దొరకని ఓ ఆనందం అనుభూతి ... లేక గొప్పతనం ఏదైనా అనుకోండి మరొకరికి దొరికితే తృప్తిపడేవారు చాలామందుంటారు. అందరూ అలా వుండరు. తన భర్తకంటే, ఐశ్వర్యం, అంతస్థు ఓ మెట్టు పైన వున్న భర్త తన చెల్లెలుకు దొరికితే, అక్కకు సర్వ సాధారణంగా అసూయ కలుగుతుంది. కాని అదిచూసి సంబరపడే అక్కలుకూడా వుంటారు. నా విషయంలో కూడా అంతే అయింది. కాలేజీలో చదివే అదృష్టం నాకెలాగూ కలగలేదు. స్కూలు ఫైనల్ పూర్తయ్యాక కాలేజీ మెయిన్ గేటుముందు నిలబడి, గర్వంగా ప్రత్యేకమైన జాతికి చెందిన [illegible] కాలేజీ విద్యార్థులు కాంపౌండులో ఓక్లాసునుండి మరోక్లాసుకు కదలిపోతుంటే, చూస్తూ గుటకలు మ్రింగుతూ చూస్తూ అందని పండుకోసం ఆశించిన రోజులు జ్ఞాపకానికి వచ్చాయి. ఎలాగైనా రాధను చదివించి తీరాలి. అందరు కాలేజి అమ్మాయిలకు మల్లే [illegible] రకరకాల దుస్తులు ధరించి రిక్షాలోనో, టాక్సీలోనో, కాలేజీకి వెళ్ళలేకపోవచ్చు

# ప్రేమించకు

గాని కనీసం ఉన్నత విద్య అభ్యసిస్తోందన్న తృప్తి నన్ను వరిస్తుంది. పరితపిస్తున్న నా మనసు తుషార బిందువులు వర్షించినట్లు చల్లబడింది. నా నిర్ణయం పార్వతికి వివరించాను. "మంచి ఆశయాలున్నంత మాత్రాన చాలదు అందుకు తగిన స్తోమత వుండాలి. దాని కాలేజి చదువు కోసం తగలబెట్టే సొమ్ము మిగల్చగలిగితే వేన్నీళ్ళకు చన్నీళ్ళలా దాని పెళ్ళికి తోడవుతుంది. బాగా ఆలోచించండి"

నా అభిప్రాయం మారదని తెలిశాక పార్వతి నాకు సాయంగా నిలబడింది.

రాధ కాలేజిలో చేరింది. స్కూలు ఫైనలు ఫస్టుక్లాసుగా ప్యాసయింది. తెలివైనపిల్ల అనవసరంగా "అదీ.ఇదీ కావాలి" అడిగేదికాదు. పుస్తకాలుకూడా. స్నేహితుల దగ్గర్నుంచి, లైబ్రరీనుండి తెచ్చుకుని చదివేది. అత్యవసరమైన పుస్తకాలు మాత్రం కొనేది. టంచనుగా టైముకువెళ్ళి, గురిచూసి వదలిన బాణంలా టైముకు ఇంటికి తిరిగివచ్చేది.


అలాంటి రాధ ఏ ప్రేమ వలలోనో పడిందంటే నేను నమ్మలేకపోయాను. ఒక వేళ అదే నిజమైతే ఏం చేయాలన్న తలంపు రాగానే జవాబు దొరకకుండా సమస్యనుంచి తప్పించుకుపోటానికి ప్రయత్నించాను. ప్రేమించినవారు తప్పకుండా పెళ్ళిచేసుకుంటారన్న గ్యారంటీలేని కారణంచేత నేను మరీ గాభరాపడ్డాను. రాధను నిలదీసి అడగవచ్చు. ఆమెకు నా యందున్న గౌరవాభిమానాలు దేవుడిమీదకూడా లేవని నాకుబాగా తెలుసు ... కాని స్వచ్ఛమైన నీటిలో మట్టిబెడ్డ విసిరినట్లు ఆమె మనసును మలినంచేసి, నా దృక్పథానికి అవధులు నిర్ణయించటం నాకు సుతరామూ ఇష్టంలేదు.

పార్వతి గరిటె చేతబట్టుకుని. ఘళ్ళీనా ముందు నిలిచింది:

"ఇప్పుడు టైమెంతైందో చూశారా!... ఏడున్నర... మా పక్కింటి పావనికూడా దీనిక్లాసే కదా!... కాలేజినుండి తిరిగివచ్చాక గుళ్ళోక్కూడా వెళ్ళివచ్చేసింది... అందుకే అప్పుడే మొత్తుకున్నా. ఎవడికైనాయిచ్చి అప్పుడే పెళ్ళి చేయమని...."

"పిగోడు చాలించు...రాధ వస్తున్నట్టుంది.." అనటం. రాధ ఇంట్లో అడుగు పెట్టడం ఒక్కసారే జరిగాయి. ఏనాడూ లేనిది ఆమెను ఎగదిగ చూశాను. ఎప్పటిమల్లేనే కనిపించింది అలసి సొలసివచ్చినట్లుంది. ముఖంనిండా స్వేద బిందువులు... అవునుమరి ... మైలున్నర నడచి రావాలి.

"ఇంత ఆలస్యమైందేం రాధా..." అనిలేప



యక్షిణి

చిత్రం: బి. శశి, ఏకిశెట్టిపాలెం

రునవ్వు తెచ్చుకుని అడిగాను పక్కనేపార్వతి నిలబడి వుందికనక ఆవశ్యకం అయినా అడిగాను

"అదా ఇవేళ సాయంత్రం కాలేజీలో తెలుగు డిబేటింగు అన్నయ్యా!... ఒక్కొక్కరు పది నిమిషాలకంటే మాట్లాడకూడదని అధ్యక్షుడు హెచ్చరించినా. అరగంట మాట్లాడారు...కొందరు పాలిటిక్సు కూడా దంచేశారు చాలా ఇంటరెస్టుగా వుండటంవల్ల మధ్యలో వదలబుద్ధి కాలేదు...

"ఇంతకూ ఆ అసహాయుడైన అధ్యక్షుడెవరమ్మా!

"ఇంకెవరు! మా తెలుగు లెక్చరరు సుబ్బారావుగారు ... మీక్కూడా ఆయన్ని తెలుసుగా? అని నవ్వింది. ఆ నవ్వును ఎనలైజ్ చేస్తే ఒక్క అమాయకత్వం కనిపించి మరేమి కనిపించలేదు అలాంటి రాధననుమానించటం తప్పనిపించింది.

"పక్కింటి జానకి ఎప్పుడో వచ్చింది..." అంది పార్వతి.

రాధ పకపక నవ్వింది! ...

"అది పట్టి కొయ్యబొమ్మ! ... పుస్తకాలే దాని ప్రపంచం. ఇతర కార్యకలాపాల్లో పాల్గొనదు .. క్లాసులో ఎవరితోనూ మాట్లాడదు. అసలు నాతో మాత్రం మాట్లాడుతోంది కనకనా ...మరి కాలేజీలో చదవటం కేవలం పుస్తక పాండిత్యంకోసంకాదు. ఏమంటావన్నయ్యా!... అన్నీ తెలుసుకోవాలి. లోకంలో మనచుట్టూ జరిగే సంగతులన్నీ తెలుసుకోవాలి ... అందరు విద్యార్థులు లోకం పోకడ తెలుసుకుని జనరల్ నాలెడ్జి అభివృద్ధిచేసుకుంటే ఉత్తమ పౌరులుగా మారిపోతారు. అంటూ ఏదో ఉపన్యాస ధోరణిలో చెప్పుకుపోయింది.

పార్వతి నావంక కోపంగా చూసింది.

"నిజాన్ని కప్పిపుచ్చటానికి ఆడుతున్న నాటకం ఇదంతా." అని ఆ చూపుల కర్థం.

"అసలే ఆలస్యమైంది" తరువాత మాట్లాడుకుందాం. ముందెళ్ళి కాస్తకాఫీతాగు" అని పరిస్థితుల్ని చక్కబరిచాను. ఏదో చెప్పాలనుకున్న పార్వతి ఆ ప్రయత్నం విరమించింది. ఆమెను వెంబడించింది.

మర్నాడు తెల్లవారేసరికి, నేనీ ఉదంతమంతా మర్చిపోయాను. నా పనిలో మునిగిపోయాను.

ఈ సమస్య నిలా ఎప్పుడూ వాయిదా వేస్తూ కూర్చోటం కుదరదని, ఏదో ఒకనాడు ఎదుర్కోవలసి వస్తుందని నాకు తెలుసు. కొందరు కష్టాలు రాకుండా ముందు జాగ్రత్తపడి కవచంధరిస్తారు. మరికొందరు "రానీ... చూద్దాం" అని ఆహ్వానిస్తారు. నేను రెండో రకానికి చెందిన వాణ్ణనుకుంటాను.

సాయంత్రం యథాప్రకారం, కుంటిస్టూలు, పేపరు, కాఫీలమధ్య హాయిగా తీరుబడిగా కూర్చున్నాను. తుఫానులా పార్వతి వచ్చి పడింది.

"అందరూ మీలాగ, కొంపకు నిప్పంటుకున్నా, చీకూ.చింతా లేకుండా వుండగలిగితే లోకంలో కష్టాలంటూ వుండవు..." అని ఎత్తిపొడిచింది.

చదువుతున్న పేపరు మడచి స్టూలుమీద ఉంచాను...పతనం ఇక కొనసాగదని తెలుసు.

"సాయంత్రం జానకి నడిగి చూశాను, డిబేటేమీ లేదట... అంటే రాధ అబద్ధ మాడిందని రుజువైంది.'' నాకు నిజంగా కోపం వచ్చింది.

"పారూ!... నువ్వలా జానకి నడగటం తప్పు... మన ప్రశ్నలకు, సందేహాలకు మనమే జవాబులు వెతుక్కోవాలి ... ముఖ్యంగా ఇలాంటి విషయాలు పరాయివారితో చర్చిం

కూడను. లోకులు కాకులన్నారు. ఆ జానకి ఎంతటి మొద్దైనా. పీ ప్రశ్నలకు చిలవలూ పల వలూ. తగిలించి ప్రచారం చేస్తుంది.... రాధ ఏదో తప్పుడు పని చేసున్నట్టు మువ్వనుమా విస్తున్నానని తప్పకుండా వూహించి వుంటుంది. ఇక ముందిలాంటి తెలివితక్కువ పనులు చేయకు.' అని కసిరాను.

పార్వతి కూడా నొచ్చుకుంది.

"నే నలా అడగటం పొరపాటే ననుకోండి ...కాని రాధ విషాన్ని ఎందుకు దాచాలి? నాకేం జవాబు చెప్పాలో తెలిసింది కాదు. రాధ చెడ్డదన్న వూహకు నా మనసులో తావులేదు.

ఆ జానకి మాటలు నేను నమ్మను... విన రాధ చెప్పింది మరిచిపోయావా? ... అదో పుస్తకాల పురుగు. దానికి బాహ్య ప్రపంచ తెలియదు...కాలేజీ వదలగానే తిన్నగా ఇంటి తిరిగి వచ్చేనుంటుంది .."

"అవునవును... మీ చెల్లాయి ప్రేమపాఠాల కూడా నేర్చుకుని. ఆ కళలోకూడా ఓ డిగ్రీ సంపాదిస్తుంది. చూస్తూ వుండండి... నా ఖర్మ! మీతోఅని ఏంలాభం! ఇదుగో చూడండి.. అద్దోముక్కో తేల్చేయాలి. ఇలా ఎన్నాళ్ళు వూరుకుందామని మీ అభిప్రాయం? లేదా. నేనే కనుక్కుంటాను. దాన్ని నిలదీసి అడిగేస్తాను. తరువాతమీరు "అయ్యో..మొర్రో" అన్నా లాభంలేదు.

ఎడున్నరకు రాధ వచ్చింది.

ఆలస్యమెందుకైందని అడుగబోయాను.

"ఎందుకాలస్యమైందని అడుగుతున్నావుకదూ ఇవేళ ఇంగ్లీషు స్పెషల్ క్లాసు. ఆ లెక్చరరుగాదు ఒక పాఠాన్ని రెండు మూడుసార్లు వివరిస్తారు. అప్పటికైనా ఆయనకు తృప్తికలగదు మరీ చాదస్తం ఆయనది. ఒక్కొక్క వాక్యాన్ని ముక్కలు ముక్కలుగా విడగొట్టి అర్థాలు అపార్థాలు చెబుతాడు. షేక్స్పియరంటే ఆయనకో పిచ్చి.

పార్వతి అక్కడుండకపోవటం నా అదృష్టమే.

"స్పెషల్ క్లాసుకు అందరూ అటెండవుతున్నారా...

"అందరూ వస్తే అటు సూర్యుడు ఇటు పొడుస్తాడు, పాతికమంది వస్తారు. జానకిఅసలు రాదనుకో. మళ్ళీ ఆమె ముఖ కవళికలు పరీక్షించాను.

ఏలాంటి మార్పులేదు.

ఆ రాత్రి పార్వతి మరికొన్ని విషయాలు చెప్పింది.

అందులో మచ్చుకొకటి - వీధి చివరున్న సీతమ్మతో పిచ్చాపాటి మాట్లాడుతుంటే చూడాయగా పరోక్షంగా రాధను గురించిన ప్రసక్తి

# గాథావళి-90

# నేర్పూ - జ్ఞానమూ

ఆంగ్ల రచయిత ఆస్కార్ వైల్డ్ గొప్ప సంభాషణా చతురుడుగా ప్రసిద్ధిపొందాడు అతను మాట్లాడుతూవుంటే వినేవాళ్ళకు వినోదం విజ్ఞానం కూడా లభించేవి. అతి గడుసుగా, అతి చమత్కారంగా జవాబులు చెప్పేవాడు; అందులో హాస్యం తొణికిసలాడేది. "నేను నానేర్పునంతా నా రచనల్లోను, నా జ్ఞానమంతా నా సంభాషణల్లోను పొందుపరుస్తాను" అన్నాడు వైల్డ్ ఒకసారి తనను గూర్చి మాట్లాడుతూ.

ఒకసారి ఆస్కార్ వైల్డ్ రచించిన నాటకం ఒకచోట ప్రదర్శించారు. తగినంతమంది ప్రేక్షకులు రాక, నటీనటులు సరిగా చెయ్యక ఆట రక్తికట్టలేదు. అదిచూచి ఆస్కార్ వైల్డ్‌ను ఒక మిత్రుడు "మువ్వురాసిన నాటకం ఫెయిలయిందిటగా" అని పలకరించాడు.

"అబ్బే అదేంలేదు, నాటకం దిగ్విజయంగా జరిగింది; ఎటొచ్చీ ప్రేక్షకులే ఫెయిలయ్యారు అన్నాడు వైల్డ్.

వచ్చిందట. ఈ కాలంలో కాలేజీలో చదివే అమ్మాయిల్ని నమ్మేందుకు వీల్లేదని. ఇంటి కాలస్యంగా వస్తూ అడ్డమైన చోట్ల తిరిగి. తల్లిదండ్రుల కళ్ళల్లో దుమ్ముకొడతారని సీతమ్మ వాపోయిందట. అది రాధనుద్దేశించి అన్నదేనని పార్వతి అభిప్రాయం.

ఇలా పీడను చూసి రూపకల్పనలు చేసే కంటే. రంగంలోకి దిగి నిజానిజాలు తెలుసుకోవాలని నిశ్చయించుకున్నాను. ఈ విషయమూ తేటతెల్లంగా తెలిసే వరకూ రాధను అడక్కూడదనికూడా మేం ఇద్దరం నిర్ణయించుకున్నాం

ఆ తరువాత రెండురోజులు ఆఫీసులో పని ఎక్కువగా ఉండటం వలన ఈ సంగతి మరిచిపోయాను. రాధ మొన్న సరిగ్గా అయిదున్నరకు తిరిగి వచ్చిందట మేం ఆమెను కనిపెడుతున్నామని పసిగట్టిందేమో!...కాని మళ్ళీ నిన్న ఎనిమిదింటికి వచ్చిందట.

సాయంత్రం ఆఫీసు వదిలాక స్వేచ్ఛగా తియ్యటి చల్లటి గాలి పీలుస్తూ యిహాన్ని మరచి నడిచి వస్తుంటే తెలుగు లెక్చరరుగారు ఎదురుపడ్డారు

"ఏమోయ్ రమణా! .... కులాసాయేనా? ... రాధ ఎలా చదువుతోంది? తెలుగులో ఫసనుకో. అని పలకరించారు.

"ఏదో బాగానే చదువుతోంది....పుస్తకాలు చదివేకంటే దానికి డిబేట్లవంటి వాటిమీద ఎక్కువ శ్రద్ధ వున్నట్టుంది. మొన్న శుక్రవారం సాయంత్రం తెలుగు డిబేటు జరిగిందట...చాలా ఇంటరెస్టింగా వుందట. మీ వుపన్యాసం అమోఘమని పదేపదే అంటోంది..."

ఈ దెబ్బతో ఆ డిబేటు రహస్యం బయటపడి తీరాలి.

నిజం!...నేననుకున్నట్టు ఆయన తెల్లమొహంవేసి అరనిమిషానికి తేరుకున్నారు.

"ఏమంటున్నావ్?...నేను ఏదో ఆలోచిస్తూ వుండిపోయాను. సరిగ్గా వినిపించుకోలేదు..." అన్నారు ఆ మాటల్నే తిరిగి వినిపించాను.

"చిత్రంగా వుందే ... రాధ నిన్ను ఫూల్ చేసిందనుకుంటా. శుక్రవారం వంట్లో బాగా లేక నేను కాలేజీకి వెళ్ళలేదు. ఇంక డిబేటు మాటంటావా? పరీక్షలు దగ్గరపడుతున్నాయని ప్రిన్సిపాల్ రెండు నెలల కితం అలాంటి కార్యక్రమాలన్నీ రద్దుచేశారు. నీ చెల్లెలు ఎవరైనా స్నేహితురాలింటికి వెళ్ళి వుంటుంది ..." అన్నారు నవ్వుతూ.

"స్నేహితురాలా? ... స్నేహితుడా?" అని నన్ను నేను ప్రశ్నించుకున్నాను ... రాధ నాతో అబద్ధమాడటం ఇదే మొదటిసారి.

రావుగారి దగ్గర సెలవుతీసుకుని నడక కొనసాగించాను. మనసంతా చీకటితో నిండిపో

ఆయుర్వేదము -
జాతీయ వైద్యము
రక్తనష్టము నరముల బలహీనత, గుండెదడ, రక్తపుపోటు, అతిమూత్రము మొదలగు అనేక వ్యాధులకు ఆయుర్వేదములో నమ్మకమైన చికిత్సలు గలవు
ఉచిత సలహాలకు:
ఇండియన్ మెడిసిన్ హౌస్,
(వెర్సిటాలి ఉత్పత్తిదారులు)
విజయవాడ—2.

# ప్రేమించకు

యింది ఆహ్లాదకరంగావున్న ఆగాలి వడగాడ్పులా తగిలింది. రాధ ఎవర్నైనా ప్రేమించి పెళ్ళి చేసుకోకుండా మనుకున్నా నేనింత బాధపడి వుండను. తను చేస్తున్న పని తప్పని నిర్ధారణ చేసుకుని. దాన్ని కప్పిపుచ్చటానికి అబద్ధాన్ని మెరుగ్గా పూసిన కుంటిసాకులు సాధించటమెందుకు .. ఉన్నదున్నట్లుగా చెప్పొచ్చుగా ... న్యాయమైన ఆమె కోరికను నేనెన్నడూ కాదన లేదుగా అదీకాక. ఎందుకో రాధ మామంది దూరవుతోందన్న భయం పట్టుకుంది.

ఐదు నిమిషాలు నడిచేసరికి రంగారావు ఎదురుపడ్డాడు ... పెదకబోయిన తీగ కాళ్ళకు చుట్టుకున్న సామెతలా ... అతను బి. ఎ. ఫైనలియర్ చదువుతున్నాడు. అతని తండ్రి నేనూ ఒకే ఆఫీసులో పనిచేస్తున్నాం. ఎందుకూ పనికి రాని కబుర్లు కొన్ని చెప్పుకున్నాక నా పథకాన్ని అమలులో పెట్టాను. "ఒరే రావూ...ఆ షేక్స్పియర్ లెక్చరరింకా వున్నాడా ... రిటైరై పోయాడా ... జిడ్డులాగ పట్టుకుని. ప్రతి వాక్యాన్ని సాగదీసి అరగంట వ్యాఖ్యానించి చంపుకు తింటాడటకదూ ... రావుగారికి మల్లే అతను కూడా సున్నాలా చూశాడు.

"అలాంటి లెక్చరరెవరూ కాలేజీలో లేరే... మేము చేరేముందున్నట్లు కూడా నేనెప్పుడూ విన లేదు ..."మీ మాటలు నాకు సరిగ్గా అర్థంకావటంలేదు.

"ఆయనేనోయ్ రాధ క్లాసుకు షేక్స్పియర్ చెబుతున్నాయన.

అతను పకపక నవ్వాడు.

"రాధ చాలా చమత్కారంగా మాట్లాడుతుందిలావుందే. ... "వ్యంగ్య ధోరణిలో అనుంటుంది.

ఆయన ఒక్కొక్క రంగం ఒక్కొక్క పిరియడ్లో ముగించిపారేస్తాడు ... తతిమా రెండు మూడు పిరియడులు ఏదైనా హస్కు కొడుతుంటాడు. చివరి పీరియడ్ ఆయనదగ్గర చాలా మంది అమ్మాయిలు. అమ్మాయిలు ఆయన అనుమతి తీసుకుని ఏ సినిమాకో.బీచీకో పోతారు.

"అయన స్పెషల్ క్లాసులుకూడా పెడతాడని విన్నాను."

"ఎందుకు...నాటకాన్ని మరింత తీరుబడిగా కొనసాగించేందుకా ..." అని మళ్ళీ పకపకా నవ్వాడు.

"మీ కాలేజీ చాలా చిత్రమైనదోయ్... అని పైకి నవ్వి లోన ఏడ్చి ముందుకు నడిచాను.

ఇంకెవర్నీ ఏమీ అడగవలసిన అవసరం లేదు. రాధ ఆలస్యంగా వచ్చేందుకు చెప్పిన కారణాలన్నీ కల్పితమన్న సంగతి ఋజువైపోయింది.... పార్వతి గెలిచింది. నేను ఓడిపోయాను ... ఇంతకూ. రాధ ఏ యువకుడితోనో బీచికి. షాపింగుకు లేక సినిమాకు వెడుతుందని ఎలా వూహించటం ... నాటొంద ... ఇంకెక్కడికెళుతుంది. ఏ స్నేహితురాలింటికో. చదువుకోనేందుకు. పాఠాల్లో సందేహాలు తీర్చుకోనేందుకు వెడుతుందనుకొంటే ఆ మాట మాతో చెప్పొచ్చుగా ... అబద్ధాల మేడ కడుతోంది కనక మేం. ఆమోదించని ఏదో తప్పుడు పని చేస్తోందన్నమాట ...వంగనాచిలా నటిస్తోంది ...పళ్ళు పటపట కొరికాను కోపంతో వళ్ళంతా గజగజలాడింది. ఆవేశంతో పెద్ద పెద్ద అడుగులు వేసూ పావుగంటలో ఇల్లు చేరుకున్నాను. ఆరున్నరైంది. రాధ ఇంకా రా లేదు. అవును... ఎందుకొస్తుంది తన ప్రియుడితో ఏ హోటల్లో "ఫామిలీరూం"లో సీటు దున్నరిస్తూ ముసిముసి నవ్వులు నవ్వుతూ ప్రణయ కలాపాలు జరుపుతూంటుంది. ఛీ...ఛీ...తల్చుకుంటే నాకు సిగ్గేసింది. రాధను ఎంత పవిత్రంగా పెంచాం ఎలా మారిపోయింది... పోనీ. రహస్యంగా, కాలేజీ విడిచాక ఆమెను వెంబడించి ఎక్కడకు వెడుతోందని కనుక్కుంటే ...నామీద నాకే అసహ్యం వేసింది. స్వంత చెల్లెల్ని. గూఢచారిలా వెన్నంటడమా ... అది పిరికితనం ... రానీ అంతు కనుక్కుంటాను. అంతా విన్నాక పార్వతికూడా రుసరుసలాడింది.

"తొందరపడి నోటికి వచ్చినట్టు వాగకండి. మంచిగా. నెర్పుగా అతనెవరో కనుక్కోండి సున్నితమైన మనసు ఏ మయ్యో గొయ్యో చూసుకుంటే..."

"దానికి దీని కోసం నాసుఖాల్ని త్యాగంచేసి ఖర్చులు తగ్గించుకుని. చదివిస్తున్నా నా దగ్గరున్నది నిజాన్ని దాచివుంచి అబద్ధాలాడేందుకు ధైర్యం వచ్చినప్పుడు అదివున్నా లేకపోయినా ఒకటే నాకు అనరిచాను. పార్వతి అరచేతితో చప్పున నా నోరు మూసింది.

"అరవకండి...ఇరుగు పొరుగువాళ్ళు వింటే సిగ్గుచేటు...నేననే దేమిటంటే ఆ అబ్బాయెవరు... ఏం చేస్తున్నాడు...ఏం కులం...గోత్రం మొదలైన వివరాలు కనుక్కొని. వాడికే దీన్నిచ్చి పెళ్ళి చేయటానికి ఆలోచించటం మంచిది... ఎందుకంటె...మరీ...ఈ కాలపు అమ్మాయిల్ని నమ్మేందుకు వీల్లేదు. చడీ చప్పుడూ లేకుండా, రిజిస్టర్ మేరేజీ చేసుకుంటారు..."

పార్వతికి జవాబు చెప్పేలోగా. రాధ వచ్చేసింది. ఆ వేళెందుకో చాలా వుత్సాహంగా కనపడింది. ఏనాడూ లేనిది. తల్లో గంపెడు మల్లెపూలు దండగా తురుముకుంది. కళ్ళు తళ తళమంటున్నాయి ... కొంపతీసి. పార్వతన్నట్టు. పెళ్ళికి ఏర్పాట్లన్నీ పూర్తయి పోయాయేమో... ఇంకా నయం...నా అదృష్టం బాగుండబట్టి. జంటగావచ్చి "అన్నయ్యా...నమస్కరిస్తున్నాం ఆశీర్వదించండి" అన్నారు కారు.

రాధ ఒక్క నిమిషం, అన్నయ్యను వదినను పరీక్షగా చూసింది.

"ఇద్దరూ అదో రకంగా కనిపిస్తున్నారు... ఏమైనా చిన్న తగాదా..."అంటూ సాగదీసి చిలిపిగా నవ్వింది.

నేను నవ్వును బలవంతంగా తొక్కి పట్టాను.

"మరేం లేదు. నువ్వన్నట్టు మాలో మాకు ఓ చిన్న వాగ్వివాదం. ఈ వేళ నువ్వు ఆలస్యంగా వచ్చినందుకు కారణం షేక్స్పియర్ స్పెషల్ క్లాసని నేను...మరో తెలుగు డిబేటని మీ వదిన...ఇంతకూ గెలుపెవరిది"

రాధ విరగబడి నవ్వింది...తెల్లటి మల్లెపూవు లాంటి స్వచ్ఛమైన నవ్వు.

"గెలుపు నీదే అన్నయ్యా! ఆ ఇంగ్లీషు లెక్చరరుగారు చంపుకు తింటున్నారనుకో"

రంగారావు నా ఎదురుగా నిలబడి నవ్వాడు.

నేను లేచి నిలబడ్డాను. పొంగివస్తున్న కోపాన్ని ఎలాగో అణచివుంచాను.

"రాధా! ఎన్నాళ్ళిలా నాటకం ఆడుదామనుకుంటున్నావ్... అని గద్దించాను.

రాధ బిత్తరపోయి చూసింది. చూడదుమరీ అమాయకుడైన అన్నయ్య ఇదంతా ఎలా తెలుసుకో గలిగాడని ఆశ్చర్యపోతుంది గామోలు...

"ఏం నాటకం అన్నయ్యా ... నేను చెప్పేదంతా అబద్ధమైతే నువ్వే కాలేజీకి వెళ్ళి కనుక్కోరాదూ" అని ఎదురు ప్రశ్న వేసింది.

"అంతా కనుక్కొనే చెబుతున్నాను...ఎవడా అబ్బాయి... వివరాలు కాస్త అందజేయగలవా ఆన్నీ సవ్యంగా వుంటే వాడికే పెళ్ళిచేసుకుందువుగాని..."

"వదినా.... అన్నయ్యకేమైనా మతి భ్రమించిందా ఏమిటి ... అబ్బాయేమిటి సింగినాదం,



అజంతా శిల్పం (ప్రతికృతి)
చిత్రం: పి. జె. విజయానందం, హైదరాబాదు

నేనలాంటి దాన్ని కానని మీకు తెలియదా? ఎందు కిలా నన్ననుమానిస్తున్నారు? మీరు దైవ సమానులు... మీ దగ్గర్నుంచి నేనేమీ దాచటంలేదు. అన్నట్టు వదినా? నీ పుట్టినరోజు రేపే కదూ...

"రాధా!... మాటమార్చకు ... నువ్వు ఆల స్యంగా వస్తున్నందుకు చెప్పిన కారణాలన్నీ కల్పితాలు. నా దగ్గరెందుకు అబద్ధమాడావ్?... నిజం చెప్పు...నీ శ్రేయస్సు కోరేవాణ్ణి నేను... నా దగ్గర దాపరికం తగదు.

రాధ మాట్లాడలేదు. తలవంచుకుని నిలబడింది!

"నువ్విలా మౌనంగా వుంటే పనికిరాదు... నా ప్రశ్నకు జవాబు చెప్పు."

"నేను తప్పుడుపని ఏది చేయలేదు...నన్ను నమ్మండి... నేను ఇదివరకటి రాధనే...నాలో ఎలాంటి మార్పూ లేదు..."

"మరి ఆ అబద్ధాల తోరణం సంగతి!..."

మళ్లీ మౌనం. ఆవేశాన్ని, కోపాన్ని అణచు కోలేకపోయాను ... మనిషికీ, మృగానికీ మధ్యవున్న ఆ పల్చటితెర ఏ క్షణంలోనైనా చిరిగిపోవచ్చు... కోపంతో అటూ యిటూ ఊగిసలాడుతున్న నన్ను చూసి భయం భయంగా చూసింది.

"మౌనం అర్ధాంగీకార మన్నారు. నన్ను మోసగించావు. నా కళ్ళకు గంతలుకట్టి నాటక మాడావు. ....అవునా?...అవునా?....

రాధ చెంప ఛెళ్ళుమంది.

పార్వతి పులిలా ముందుకురికి నా చేయి పట్టు కుంది.

వయసు వచ్చిన ఆడపిల్లమీద చేయి చేసు కుంటున్నారా?... సిగ్గులేదూ!" అని మంది పడింది. అనుకోకుండా జరిగిన ఆ సంఘటనకు నేను మరుక్షణం కృంగిపోయాను...ఆ కుంట స్థూలుఖిప కూలబడ్డాను... ఆప్యాయత, అను రాగం. ఒలకబోసి పెంచి పెద్దచేసిన రాధను చెంపపెట్టు పెట్టిన ఆ చేతిని నరికివేసినా బాగుం డును.

రాధ పైకి గట్టిగా ఏడవలేదు.

చెంపలమీదుగా కన్నీరుకారటం ఓరకంటితో గమనించాను.

"రామ్మా!... మీ అన్నయ్యకు ఎప్పుడెలా ప్రవర్తించాలో తెలియదు." అంటూ పార్వతి రాధను లోపలికి తీసుకుపోయింది.

ఆడదాని మనసలాంటిది. నిజానిజాలు కను క్కొమని, ఇన్నాళ్ళూ నన్ను వేపుకుతిని, ఇప్పుడు తను మంచిదనిపించుకోటానికి ప్రయత్నిస్తోంది... స్వార్థపరురాలు...

ఆ రాత్రి రాధ అన్నంతినలేదు... మేం నిర్బంధించలేదుకూడా. ఒంటరిగా చీకటి గదిలో పడుకుంది. మాక్కూడా కంటిమీద కునుకురాలేదు.

"మంచిమాటల్తో నిజం బయటపెట్టించాలి కాని, అలా మూర్ఖంగా ప్రవర్తిస్తే ఎలా?" అని పార్వతి బోధించింది.

"ఇకముందు ఏం చేయాలి?..." అని ఆలోచిస్తూ ఆ రాత్రంతా గడిపాను.

ఉదయం అయిదు గంటల తరువాత కొద్దిగా నిద్రపట్టింది.

మెలకువ వచ్చేసరికి ఎనిమిదైంది.

ఆవేళ ఆఫీసుకు సెలవు. అందుకే గమోలు పార్వతి నన్ను మామూలుగా ఆరున్నరకు లేప లేదు. వంటింట్లోంచి, పార్వతి, రాధ మాట్లాడు కోటం వినిపించింది.

పొద్దున్నే, ఇద్దరికీ మాటామాటా పెరిగి, ఏదైనా మనస్పర్థలకు దారితీస్తుందేమోనని భయ పడ్డాను.

కాని...

ఇద్దరూ నిరగబడి సెలయేటి గలగలల్లా నవ్వు కుంటున్నారు.

రాధ ఏదో చెబుతోంది.

"ఉండుండు... నీకూ్కడా పెళ్ళైనప్పుడు అదంతా తెలిసివస్తుంది." అంటోంది పార్వతి.

"ఓహో!... అదా సంగతి!... అంటే పార్వతి పూర్తి వివరాలు రాబట్టిందన్నమాట. పార్వతి ఆమోదముద్రకూడా పడినట్టుందే..." అనుకుంటూ వంటింట్లోకి వచ్చాను పార్వతిని చూసి శిలాప్రతిమలా నిలబడిపోయాను.

అప్సరసలా కనబడింది. తలంటిపోసుకున్న జుత్తు ఆరటానికి పరియబోసుకుంది... చెరో పక్కా రెండు గులాబీపూలు... యౌవనంలో పదేళ్ళు వెనక్కిపోయిన ఆమె రూపురేఖలు!... పార్వతి కొత్తగా కనిపించింది... అరె!... ఆ లేతాకుపచ్చరంగు జార్జెట్ చీర!... ఎప్పుడుకొంది? కనీసం అరపైరూపాయలైనా అయివుంటుంది. ఇంతడబ్బు దానికెక్కణ్ణుంచి వచ్చింది?... నాకుతెలియకుండా పార్వతి ఒక్కపైసకూడా దాచదు. అందుకు అవకాశం లేదుకూడా. నా జీతంలో ఒకటోతారీఖు చేరు కునేవరకి మూడునాలుగు అప్పుగోడలు దాటి తీరాలి...

ఒకవేళ రాధ తన పెళ్ళికని బహూక రించిందేమో!... ఏమిటీ వెర్రి ఆలోచనలు... ఏడాదిక్రితం, పార్వతి తన పుట్టినరోజుకని ఈ చీర కొనిపెట్టమని ఎంతగా ప్రతిమాలింది!

"మన దారిద్ర్యం నిరంతరంవుండేదే!... ఈ ఒక్కకోరికా తీర్చండి... అప్పుచేసైనా సరే!"

నేను నిస్సహాయంగా నవ్వాను... ఆ తరు వాత పార్వతి ఆ విషయం మర్చిపోయింది.

"చూడు వదినా!...అన్నయ్య నీ వంక ఎలా కన్నార్పకుండా చూస్తున్నాడో! నేను ముందే చెప్పానుగా!" అంటూ నవ్వడం మొదలుపెట్టింది.

"మెనీహాపీ రిటర్న్స్ పారూ!..."అన్నాను.

"థాంక్స్! ఈ చీర బాగుందాండీ...మా రాధ కొనిచ్చింది."

"మీ రాధేమిటీ..."

"అవును .. మా రాధే! .. మిమ్మల్ని ప్రతి మాటుకుంటే క్రిందకేడు కొడదారా?"

నాకంతా అయోమయంగా కనపడింది.

"రాధ కొనివ్వటమేమిటీ... నీ కేమన్నా మతిపోయిందా?..."

సస్పెన్స్ మరీ పొడిగిస్తే అన్నయ్య మూర్ఛ పోగలడు... చెప్పేయ్ వదినా?" అంది రాధ.

"అయితే వినండి! ... మన మనుకున్నట్టు రాధ ఎవరినీ ప్రేమించలేదు. కాలేజీ విడిచి పెట్టాక రెండుచోట్ల ప్రవేటు చెప్తోందట ఒక్క నెలరోజులు మాత్రమే... నాకీచీర కొనివ్వాలని చిన్నపిల్లలా మారాంచేస్తే సరే కొనిచ్చేదానను కొంది... కాని తనంతట తనుగా సదిన కైనా బహుమతి యివ్వాలని ఈ "సాహసాని" కొడి గట్టింది... పోనీ ఆ సంగతి ముందే ఎందుకు చెప్పలేదనడిగితే, మీరు ఒప్పుకోరుట... ఒక్క నెల రోజులు మన మేమనుకొన్నా సహించి వూరుకుందామనుకుందట ... నిన్న మీరు క్రాస్ ఎగ్జామిన్ చేసినప్పుడు నిజం చెప్పేద్దామనుకుందట... కాని నెలరోజులుగా దాచివుంచిన రహస్యాన్ని మరో రోజు కూడా కాపాడి. నా పుట్టినరోజునాడు వెల్లడించాలను కుంది..."

"మరేం అన్నయ్యా!...నిన్నటితో కాంట్రాక్టు ముగిసింది. నువ్వుకూడా ముందుగానే నా వింత ప్రవర్తనకు సంజాయిషీ అడిగివుంటే నా పథక మంతా మట్టిపాలయ్యేది. రేపట్నుంచి కాలేజీ విడిచిపెట్టగానే ఇంటికి తిన్నగా తిరిగివచ్చేస్తాను"


కన్నీటిని అరికట్టలేకపోయాను. రాధ ఎవర్నో ప్రేమిస్తోందనుకున్నాను. రాధ తన అన్నయ్యనూ, వదినెనూ ప్రేమిస్తోంది.

"ఈ పాపిష్ఠి చెయ్యి!" అని పళ్ళు పటపట కొరికాను. గోరా కుంభారిలా దాన్ని నరికి పారేయవలసిందే. కాని పాండురంగడు తిరిగి ఇవ్వడు. ●


రూ. 20/- లకే ట్రాన్సిస్టరు

ఆల్ వరల్డ్ పోర్టబుల్ 3 బ్యాండుల

ట్రాన్సిస్టరు సహకార పద్ధతిపై రూ. 330/ లకు మాత్రమే పంపబడు తుంది.



Apply

CEYLON TRADERS (WAJ-22)
POST BOX 1257, DELHI-6